జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

బుధవారం | 08-07-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 722 పేజీలు: 4 వెల : రూ.7






# రిజిస్ట్రేషన్లు.. బంద్

- జీవో 369 రద్దు చేయాలని కోరుతూ దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్
- రెండు రోజులుగా జిల్లావ్యాప్తంగా రెండంకెలు దాటని రిజిస్ట్రేషన్లు
- బోసిపోయిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు అంతంత మాత్రమే
- ప్రభుత్వానికి పడిపోయిన ఆదాయం
- రిజిస్ట్రేషన్లకు వచ్చి వెనుదిరుగుతున్న కొనుగోలు, అమ్మకందారులు

శ్రీకాకుళం, జులై 7 (వార్త): జీవో 369ను రద్దు చేయాలని కోరుతూ దస్తావేజు లేఖరులు రెండు రోజులుగా పెన్‌డౌన్ చేయడంతో జిల్లావ్యాప్తంగా భూములు, స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిపోయింది. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రతిరోజూ పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్లు జరిగేవి. నిత్యం ఈ కార్యాలయాలు కొనుగోలుదారులు, అమ్మకం దారులతో కిటకిటలాడేవి. ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం వచ్చేది. దస్తావేజు లేఖర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నాకు దిగడంతో సోమవారం శ్రీకాకుళం జిల్లాలో కేవలం 39 రిజిస్ట్రేషన్లు మాత్రమే జరగా, మంగళవారం ఒకటి కూడా జరగలేదు. ఆన్‌లైన్ ప్రక్రియపై సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించకపోవడం వల్ల భూములు, ఆస్తులు కొనుగోలు, విక్రయదారులు దస్తావేజు లేఖరులపైనే ఆధారపడుతున్నారు. ప్రస్తుతం వారు ధర్నాకు దిగడంతో ఈ పరిస్థితి నెలకొంది. కాగా, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.396ను వెంటనే రద్దు చేసి, పాత రిజిస్ట్రేషన్ విధానాన్నే కొనసాగించాలని దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెన్‌డౌన్ నిర్వహించి నిరసన తెలిపారు. జీవో 396 అమలుతో రిజిస్ట్రేషన్ సేవల ప్రైవేటీకరణకు మార్గం సుగమమవుతుందని, దీంతో దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, సహాయకులు, డీటీపీ ఆపరేటర్ల ఉపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాత విధానాన్ని కొనసాగిస్తూ లైసెన్సులు మంజూరు చేయాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా రిజిస్ట్రార్ కారాలయం వద్ద నిరసన కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు పిన్నింటి శ్రీను, ఆవాల రాము, భువన మోహన్, బలగ చంటి, అల్లు రాజారావు, కుమారస్వామి, కామేశ్వరరావు, ఇప్పిలి శ్రీను, సంతోష్, శ్రీను పాత్రో, దేవానందం, రామకృష్ణ, అన్నెపు సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

# తీరానికి.. మత్స్యకారులు

- మత్స్యకారులను ఒడ్డుకు చేర్చిన శ్రీకాకుళం పోలీసు బృందం
- మూడు రోజులపాటు నిరంతర సమన్వయంతో సహాయక చర్యలు
- బృందాన్ని అభినందించిన విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి



ఇచ్ఛాపురం, జులై 7 (వార్త): విశాఖపట్నం తీర ప్రాంతానికి చెందిన 10 మంది మత్స్యకారులు చేపల వేట నిమిత్తం బోటులో గత నెల జూన్ 24వ తేదీన సముద్రంలోకి వెళ్లారు. వేట నిర్వహిస్తున్న సమయంలో బోటు ఒడిశా సముద్ర సరిహద్దు ప్రాంతానికి చేరుకోగా ఇంజిన్ సాంకేతిక లోపం తలెత్తడంతో పాటు ప్రతికూల వాతావరణం, తుఫాను ప్రభావం కారణంగా సముద్రంలో చిక్కుకుపోయారు. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా తెలియగానే విశాఖపట్నం రేంజ్ ఐజీ, మెరైన్ విభాగం ఐజీ గోపీనాథ్ జట్టి, తక్షణమే స్పందించి శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డికి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. చిక్కుకుపోయిన మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. చిన్నానాయుడు ఆధ్వర్యంలో కవిటి ఎస్ఐ రవివర్మతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్ల చిరంజీవి, బషీర్, హోంగార్డు శ్రీనివాస్‌తో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, వెంటనే ఒడిశా సరిహద్దు ప్రాంతానికి పంపించారు. ఆయా పోలీసు బృందం ఒడిశా మెరైన్ పోలీసు, కోస్ట్ గార్డ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులతో నిరంతరం సంప్రదిస్తూ (కమ్యూనికేషన్) కొనసాగించింది. మూడు రోజులపాటు నిరంతర శ్రమతో సహాయక చర్యలు నిర్వహించి, బోటును సురక్షితంగా పారాదీప్ సముద్ర తీర ప్రాంతానికి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం మత్స్యకారులకు అవసరమైన భద్రత, ఆహారం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి, వారి కుటుంబ సభ్యుల వద్దకు క్షేమంగా చేరేలా అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల ప్రాణాలను కాపాడేందుకు అంకితభావంతో పనిచేసిన జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పర్యవేక్షణలో ఇచ్ఛాపురం సీఐ ఎం. చిన్నానాయుడు ఆధ్వర్యంలోని పోలీసు బృందాన్ని విశాఖపట్నం రేంజ్ ఐజీ, మెరైన్ విభాగం ఐజీ గోపీనాథ్ జట్టి అభినందిస్తూ, వారి సేవా స్ఫూర్తిని ప్రశంసించారు.

# రాజపురం.. బీసీ హాస్టల్‌లో.. శానిటేషన్ పనులు

- వైసీపీ నేత శ్యాం ప్రసాద్ ఆరోపణలపై కదిలిన జిల్లా యంత్రాంగం
- హాస్టల్‌లో సమస్యలు తెలుసుకున్న డివిజనల్ బీసీ సంక్షేమాధికారి



కవిటి,జులై 7 (వార్త): కవిటి మండలం రాజపురం బీసీ హాస్టల్‌లో సోమవారం రాత్రి వైసీపీ సమన్వయకర్త సాడిశ్యాం ప్రసాద్ రెడ్డి ఆకస్మిక పర్యటన అధికార యంత్రాంగంలో హడలెత్తించింది. డివిజనల్ బీసీ సంక్షేమ అధికారి మంగళవారం ఉదయమే రాజపురం చేరుకొని హాస్టల్‌ను సందర్శించారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారిని ఫోన్ ద్వారా స్థానిక సంక్షేమ అధికారితో తరచూ సంప్రదింపులు జరిపారు. రాజపురం హాస్టల్ సమస్యలపై జిల్లా సంక్షేమ అధికారిణి జిల్లా కలెక్టర్‌కు ప్రాథమిక నివేదిక అందించినట్టు తెలిసింది. హాస్టల్‌లో శానిటేషన్ పనులు అగమేఘాల మీద నిర్వహించారు. శ్యాం ప్రసాద్ రెడ్డికి అందిన ఫిర్యాదుల మేరకు ఆయన ఆకస్మికంగా తనిఖీ చేయడంతో హాస్టల్లో నెలకొన్న నిర్లక్ష్యం, మౌలిక సదుపాయాల లేమి, అరకొర భోజన సదుపాయాలు, తిరగని ఫ్యాన్లు, సరిగా లేని వెలుతురు, అధ్వానంగా ఉన్న మరుగుదొడ్లు మొదలైన అనేక సమస్యలను ఆయన వెలికి తీశారు. ఈ మొత్తం వ్యవహారం మీడియాలో ప్రచురితం కావడంతో సంబంధిత ఉన్నతాధికారులు ఉలిక్కిపడ్డారు. సంక్షేమ అధికారి ఉపేంద్రపై అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలం క్రితం నిర్మితమైన రాజపురం హాస్టల్ భవనం మరమ్మతులు చేపట్టడంలోనూ, సౌకర్యాలు మెరుగుపరచడంలోనూ అధికార యంత్రాంగం పూర్తిగా అశ్రద్ధ చేసిన విషయం.. అక్కడి భవనాన్ని చూస్తే ఎవరికైని ఇట్టే అర్థమవుతుంది. అక్కడ సమస్యలు తిష్ట వేసి విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. దీనిపై ఏ ఒక్కరు స్పందించక పోయినప్పటికీ బాధ్యతగా శ్యాం ప్రసాద్ రెడ్డి హాస్టల్‌ను పరిశీలించి విద్యార్థులతో మమేకమై, వారితో కలిసి భోజనం కూడా చేసి వారి ద్వారానే హాస్టల్ అధికారులు, సిబ్బంది పనితీరు గూర్చి తెలుసుకున్నారు. ఈ సమస్యలన్నిటిని త్వరలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేయనున్నట్టు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుంచి బాగా వెనుకబడిన బీసీ విద్యార్థులు హాస్టల్లో చేరి చక్కగా విద్యనభ్యసించాలని కోరుకుంటున్నప్పటికీ ప్రభుత్వాల తీరుతో పాటు కొంతమంది సంక్షేమ అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపంగా మారుతుంది. ఈ దుస్థితి నుంచి విద్యార్థులను, వారు నివసిస్తున్న వసతి గృహాలను సంరక్షించి మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు సైతం వాటి పట్ల దృష్టి సారించకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటూ విద్యార్థులను బాధిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఇటువంటి హాస్టల్ భవనంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఒక్కరోజు విద్యార్థులతో కలిసి ఉండాలని శ్యాం ప్రసాద్ రెడ్డి విసిరిన సవాల్‌కు ఎమ్మెల్యే అశోక్ బాబు ఏమేరకు స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## అమ్మో రాజపురం బీసీ హాస్టల్

- దారుణంగా మౌలిక సదుపాయాలు
- హాస్టల్ విద్యార్థులతో చెలగాటం
- తాగడానికి మంచినీరు కూడా లేని దుస్థితి
- పనిచేయని ఫ్యాన్లు
- టాయిలెట్లు పరిస్థితి మరీ దారుణం
- నాణ్యత లేని భోజనం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వైసిపి నేత శ్యాంప్రసాద్



కవిటి, జూలై 6 (వార్త): కవిటి మండలం రాజపురం లో గల బీసీ బాలుర వసతిగృహం పరిస్థితి అత్యంత అధ్వాన్నంగా మారింది. నాణ్యమైన చదువులు పేరుతో ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తున్నామంటూ చెప్పుకుంటున్న అధికారులు అటువంటి సదుపాయాలు ఏమీ కల్పించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు తల్లి దండ్రుల ఫిర్యాదుల మేరకు సోమవారం సాయంత్రం ఆయన హాస్టల్ ను పరిశీలించారు. హాస్టల్లో నెలకొన్న దయనీయమైన పరిస్థితులను ఆయన గుర్తించారు. విద్యార్థులు తాగడానికి మంచినీరు కూడా హాస్టల్లో లేదని వాపోయారు. చాలావరకు సీలింగ్ ఫ్యాన్లు పనిచేయకపోవడంతో విద్యార్థులు దోమలతో కాలక్షేపం చేయక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నైట్ వాచ్మెన్ లేకపోవడం విద్యార్థులకు ఇబ్బంది కరంగా ఉందని అన్నారు. చదువుకునేందుకు సరిపడా లైటింగ్ హాస్టల్లో లేదని వాపోయారు. టాయిలెట్ల పరిస్థితి కూడా దారుణంగా ఉందని గత్యంతరం లేక విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. స్టడీ అవర్ ట్యూటర్ లేరని, భోజనంలో నాణ్యత లేదని, హాస్టల్కు గేటు లేదని, గదుల తలుపులకు గొళ్లేలు లేవని,దోమల నివారణకు విండో మ్యాచులు లేవని సమస్యలను ఏకరువు పెట్టారు. భవనంలోని స్లాబులు పెచ్చులూడి ప్రమాదకరంగా మారాయని, హాస్టల్ అపరిశుభ్రమైన వాతావరణంలో ఉందని శ్యాం ప్రసాద్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఇటువంటి వసతి గృహాలను పరిశీలించాలని ఆయన పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని శ్యాంప్రసాద్ తెలిపారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



# నాగన్న గళం.. నిత్య పోరాటాల స్వర జ్వలనం




**పలాస, జులై 7 (వార్త):** ఐదు దశాబ్దాల పాటు విప్లవ గొంతుకై.. తన ఉద్యమగళంతో ప్రజల్లో చైతన్యాన్ని, ఉద్యమ స్ఫూర్తిని నింపిన 'అరుణోదయ' నాగన్న మృతికి పలు విప్లవ, ప్రజా సంఘాల నాయకులు, కవులు , రచయితలు, గాయకులు ఘనంగా నివాళులర్పించారు. విప్లవ సాంస్కృతిక ఉద్యమంలో అరుణోదయ వ్యవస్థాపక ప్రముఖులు, తన జీవితాంతం సాంస్కృతిక ఉద్యమానికే అంకితమైన అరుణోదయ నాగన్నగా సాంస్కృతిక రంగంలో ప్రసిద్ధుడైన కామ్రేడ్ పరకాల నాగన్న మృతి విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటని, విప్లవ ప్రజా ఉద్యమాలకు ఉత్తేజాన్నిచ్చిన నాగన్న గానం అజరామరమని, అరుణోదయ నాగన్న గళం నిత్య పోరాటాల స్వర జ్వలనమని ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అర్పించే నిజమైన విప్లవ నివాళులని ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. మంగళవారం జూలై 7న బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ .రామారావు, ఎ. సోమేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించిన నాగన్న సంతాప సభలో ఆయన పాల్గొని ప్రధాన ప్రసంగం చేశారు. అరుణోదయ వ్యవస్థాపక ప్రముఖ త్రయంగా సాంస్కృతిక చరిత్రకెక్కిన కామ్రేడ్ కానూరి, కామ్రేడ్ రామారావు, కామ్రేడ్ నాగన్న ఈ ముగ్గురిలో ఇంతవరకూ భౌతికంగా మిగిలి ఉన్న కామ్రేడ్ నాగన్న మృతితో ఇప్పుడు అరుణోదయ వ్యవస్థాపక త్రయం లేని లోటును సాంస్కృతిపోద్యమం ఎదుర్కొనే విషాద స్థితిని రాజశేఖర్ వివరించారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సను పొందుతూ జూలై 3న ఖమ్మంలో కామ్రేడ్ నాగన్న తుది శ్వాసను విడిచి విప్లవ సాంస్కృతిక ఉద్యమంలో తీవ్ర విషాదాన్ని నింపారన్నారు. ఆయనతో కలిసి సాగిన అరుణోదయ జ్ఞాపకాలు, ఆయన సాంస్కృతిక ఉద్యమానికి అందించిన సేవలు, చేసిన బాసలు, చెప్పిన కర్తవ్యాలను మన ముందు విడిచి ఆయన మన నుంచి భౌతికంగా దూరమయ్యారని అన్నారు. కామ్రేడ్ నాగన్న ఏ చిన్న గౌరవాన్నీ ఆశించలేదు. ఏ సన్మానాల వాసనకూ ఆయన లొంగిపోలేదు. వలసవాదానంతర కాలం ప్రసవించిన విప్లవ స్వాప్నిక గళం అరుణోదయ నాగన్న. కాలం కడలిమీద చెరిగిపోని అలలగానం నాగన్న. నాగభూమి మీద నృత్యించిన జన చైతన్యం అరుణోదయ నాగన్న. కవిగా, గాయకుడిగా, పూర్తికాల విప్లవ కార్యకర్తగా నాగన్న బహుముఖీన కృషిని ఈ సమాజానికి నాగన్న అందించారు. విప్లవ గాయకుల నిరుపమానమైన త్యాగాలను, వాళ్ళ సమాజానికి సమకూర్చిన నూత్న వెలుగులను మూల్యాంకనం చేయడానికి అరుణోదయ నాగన్న ఆలాపన , గొంతుక ఒక ఆలంబన. అలజడి నిండిన వాతావరణ నేపథ్యంలో ఒక నిరుపేద కుటుంబం నుంచి పరకాల నాగన్న పయనం మొదలైందనీ సన్నశెట్టి వివరించారు. వర్గ వైరుధ్యాలను పదును పెడుతున్న కాలంలో సాయుధ పంథా, పార్లమెంటరీ పంథాలలో ఏది సరైనదో తేల్చుకోవడానికి మేధో సంఘర్షణ జరుగుతున్న కాలంలో ఆయన కమ్యూనిస్టు పోరాటాలకు ఆకర్షితుడయ్యాడనీ తన గానం, అభినయం ద్వారా ప్రజాయుద్ధ కాలాన్ని పరుగెత్తించిన యోధుడుగా పరకాల నాగన్న తన ప్రయాణాన్ని సాగించాడని తెలిపారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నిరంతరం ప్రజల మధ్య సంచరిస్తూ, పాడుతూ ఆడుతూ పూర్తికాల కార్యకర్తగా అడవుల వెంట తిరిగాడు. అమరుల నెత్తుటి త్యాగాలను ఆకాశమంత ఎత్తు ఎత్తిపట్టాడు. కాచనపల్లి అడవులలో కనుమూసిన అమరులను తలచి గేయమయ్యాడు. అన్న అమరుడురా మన రామనరసయ్య అంటూ శోకాన్ని ఆలపించాడు.

విప్లవోద్యమంతో పాటు, తెలంగాణ ఉద్యమంలో కూడా నాగన్న మమేకమయ్యాడు. అరుణోదయ కవుల పాటలకు జీవం పోసిన గొప్ప గాయకుడు నాగన్న. కానూరి మొదలు యోచన వరకూ ఎందరో రాసిన పాటలకు తన గాత్రంతో రక్తమాంసాలిచ్చి జీవం పోశాడు. ఇంటిని వదిలేసి అరుణోదయ సంస్థనే ఇంటిపేరును చేసుకున్నాడు. అరవై ఎనిమిది యేండ్ల సుదీర్ఘ విప్లవ జీవితంలో వ్యక్తిగత ఆస్తి లేని అసలు సిసలైన కమ్యూనిస్టు నాగన్న. ఎంతోమంది నిరుపేదలకు గుడిసెలు వేయించి, వాటికి పట్టాలు ఇప్పించే పోరాటంలో భాగంగా చాలా కొత్త గ్రామాలకు ఆయన పాటలు పునాదులు వేశాయి. తనకున్న విలువను ఆయన ఏ మార్కెట్లోనూ అమ్మకానికి పెట్టలేదు. మార్క్సిజం, లెనినిజం, మావోయిజం పట్ల అచంచల విశ్వాసం ఆయనకు. ఈ సమాజం నాగన్నను నిరంతరం గుర్తు చేసుకోవడమే కాదు, ఆ స్వరాన్ని పదేపదే మననం చేసుకుంటూ ఆ సంగీత సంద్రంలో ఓలలాడుతూనే వుంది. అరుణోదయ నాగన్న కీర్తిపతాకం రెపరెపలాడుతూనే వుంటుందని నాగన్న పోరాట జీవితాన్ని తన ప్రసంగంలో సన్నశెట్టి వివరిస్తూ నివాళులర్పించారు. సంతాప సభ ప్రారంభానికి ముందు నాగన్న చిత్రపటానికి పూలదండను వేసి, పుష్పాలతో అరుణాంజలి ఘటించారు. ఈ సభలో విప్లవ ప్రజా సంఘాలు, సాంస్కృతిక సంఘాలు, కవులు , రచయితలు మేధావులు పాల్గొన్నారు. సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం శ్రీకాకుళం జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు జుత్తు వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి సవలాపురపు కృష్ణవేణి, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బతకల ఈశ్వరమ్మ, పోతనపల్లి సుకుమ,...... తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, సి ఎల్ సి రాష్ట్ర సహాయ కార్యదర్శి పత్తిరి దానెష్, ఏబీఎం రాష్ట్ర నాయకులు జోగి కోదండరావు , లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామడ సన్యాసిరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం రామారావు, పి కె ఎస్ జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధన , పిడిఎం రాష్ట్ర నాయకులు సాలిన వీరాస్వామి, ప్రజా కళామండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కోర్రోయి నేలకంఠం, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి , నేతింటి నీలం రాజు, పీవో డబ్ల్యు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. కుసుమ, బి. ఈశ్వరమ్మ , పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం .వినోద్ గొరకల బాలకృష్ణ, జుత్తు వీరాస్వామి, మామిడి భీమారావు, పి వై ఎల్ జిల్లా కన్వీనర్ సార జగన్, ప్రజా కళాకారులు వంకల రాజారావు, కుత్తుం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పారదర్శకంగా నిర్వహించాలి



**జి.సిగడాం, జులై 7(వార్త):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ ఎం.సరిత, ఎంపీడీఓ జి.రామకృష్ణారావు సర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం భాతువ గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ విధివిధానాలను రికార్డులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఎన్యూమరేషన్ ఫారాలను ఇంటింటికీ పంపిణీ చేయాలని, ఓటర్లకు ఫారాలు నింపే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలు కూడా అవసరమైన పత్రాలతో బీఎల్వోలకు సహకరించి నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని తహసీల్దార్ కోరారు. డిప్యూటీ ఎంపీడీఓ మురళి, ఆర్ఐ రాధ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఈఆర్ జన్మదిన వేడుకలు



**జి.సిగడాం, జులై 7(వార్త):** ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుడిటి ఈశ్వరరావు జన్మదిన వేడుకలు మంగళవారం కూటమి నేతల ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టిడిపి మండల అద్యక్షుడు కుమరాపు రవి కుమార్ ఆధ్వర్యం లో ఎంపీడీవో జి. రామకృష్ణారావు సమక్షంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎచ్చెర్ల నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పైల విష్టుమూర్తి, మండల పీఏసీఎస్ అద్యక్షులు బెవర జగన్నాథరావు, కూనిబిల్లి కూర్మారావు, జనసేన జిల్లా నాయకులు భూపతి అర్జున్ కుమార్, మాజీ సర్పంచ్ సాకేటి నాగరాజు, ఎపీఒ చోళ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పార్థసారథితో బాబూరావు భేటీ




**పలాస, జులై 7(వార్త):** విజయవాడలోని మంత్రి స్వగృహంలో గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని ఏపీ టీపీసీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వజ్జ బాబురావు మర్యాదపూర్వకంగా మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల సమర్థ అమలు, ప్రభుత్వ లక్ష్యాల సాధనలో ప్రజల భాగస్వామ్యం వంటి పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. రాష్ట్ర ప్రగతి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. "ప్రజల విశ్వాసమే తెలుగుదేశం పార్టీకి అతిపెద్ద బలమని, అభివృద్ధి -- సంక్షేమం -- పారదర్శక పాలనతో ప్రతి ఇంటికీ మంచి పాలన అందించడమే మా లక్ష్యం."అని పేర్కొన్నారు. ప్రజల కోసం... అభివృద్ధే లక్ష్యంగా...తెలుగుదేశం పార్టీతోనే ఆంధ్రప్రదేశ్‌కు సుస్థిర ప్రగతి సాధ్యమంటూ తెలిపారు.

## ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌కు కొత్త కళ



**సోంపేట, జులై 7 (వార్త):** సోంపేటలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు మళ్ళీ కొత్త కళ వచ్చింది. ఎంతోకాలంగా శిథిలావస్థకు చేరిన ఈ గెస్ట్ హౌస్ ను సుమారు 10 ఏళ్లుగా నిరుపయోగంగా వదిలేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆర్ అండ్ బి అధికారుల ప్రతిపాదనల మేరకు 2023లో గత ప్రభుత్వ హయాంలో గెస్ట్ హౌస్ ను మరమ్మతులు చేపట్టి తీర్చిదిద్దేందుకు 55 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.. దీంతో గెస్ట్ హౌస్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం అలాగే గెస్ట్ హౌస్ మరమ్మతులు,రంగులు మొదలైన పనులకు ఈ నిధులు ఉపయోగించి చేపట్టనున్నట్లు ఆర్ అండ్ బి వర్గాలు తెలిపాయి. పట్టణంలో మళ్లీ గెస్ట్ హౌస్ కు పూర్వవైభవం రావడం పట్ల హర్షం వ్యక్తం అవుతుంది.

## జిల్లుండలో నేడు వైఎస్ జయంతి వేడుకలు

**మందస, జులై 7(వార్త):** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలును మందస సమీపంలోని జిల్లుండ పంచాయతీలో గల ఉమాగిరి బస్టాండ్ వద్ద నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేజరు పంచాయతీ మందస పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్ చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి, మహానేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా రేపు అనగా జూలై 8 తేదీన(బుధవారం) ఉమాగిరి వద్ద జయంతి వేడుకలు జరుగుతుందన్నారు.



పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగన్ పిలుపునిచ్చారు. అదేవిధంగా మందస మండలం ఉద్ధానం క్లస్టర్ పరిధిలో రట్టి, మందస క్లస్టర్ లో ఉమాగిరి వద్ద, సిరిపురం క్లస్టర్ లో బుడారిసింగి వద్ద కూడా మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారని పార్టీ నాయకులు తెలిపారు. మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి ఆశయాలను స్మరించుకుంటూ నిర్వహించే ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, అభిమానులు, ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని పార్టీ నాయకులు కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం




**పలాస, జులై 7 (వార్త):** ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వజ్జ బాబూరావు మంగళవారం పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ వివాదాలు, సంక్షేమ పథకాల అమలు, రెవెన్యూ, రవాణా, స్థానిక సంస్థలు, సామాజిక సంక్షేమం తదితర అంశాలకు సంబంధించిన వినతిపత్రాలను సమర్పించారు. ప్రతి వినతిని శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వజ్జ బాబూరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం పారదర్శకత, జవాబుదారీతనం, వేగవంతమైన పాలనకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమం కేవలం వినతులు స్వీకరించే వేదిక మాత్రమే కాకుండా, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని తక్షణమే స్పందింపజేసే సమర్థమైన వ్యవస్థగా మారిందని ఆయన తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ బాధ్యత కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి వినతిపై నిర్దిష్ట గడువులో చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన, బాధ్యతాయుత పరిపాలన, సమస్యలపై తక్షణ స్పందన అనే మూడు సూత్రాల ఆధారంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ గ్రీవెన్స్ కార్యక్రమం మరోసారి స్పష్టం చేసింది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.

## జీవో 396తో డాక్యుమెంట్ రైటర్స్

# గొంతు నొక్కుడేనా?

- "వేల కుటుంబాల జీవనోపాధిపై వేటు"
- "ప్రజల విశ్వాసానికి ప్రత్యామ్నాయమేదీ?"
- "డేటా భద్రతపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి"
- ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్



**పలాస, జులై 7 (వార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నమోదు, స్టాంపుల శాఖ ద్వారా గత నెల 30వ తేదీన జి.ఓ.ఎం.ఎస్.నెం.396ను జారీ చేసింది. ఈ జీవో ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా నమోదు సేవా కేంద్రాలను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీంతో దశాబ్దాలుగా ప్రభుత్వ అనుమతితో సేవలందిస్తున్న డాక్యుమెంట్ రైటర్స్ భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొందని, ఈ నేపథ్యంలో పలాసకు చెందిన ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ బాబా మంగళవారం పలాసలో విలేకరులతో మాట్లాడుతూ కొత్త జీవోతో డాక్యుమెంట్ రైటర్స్ జీవనోపాధికి గండిపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల ద్వారా అనుమతి పత్రాలు పొంది సేవలందిస్తున్న వేలాది మంది డాక్యుమెంట్ రైటర్స్ భవిష్యత్తుపై జి.ఓ.ఎం.ఎస్.నెం.396లో ఎలాంటి ప్రస్తావన లేదన్నారు. "ప్రభుత్వమే లైసెన్స్ ఇచ్చి, ఇప్పుడు వారిని రోడ్డున పడేస్తుందా?" అని ప్రశ్నించారు. తరతరాలుగా ప్రజల భూములు, వారసత్వ పత్రాలు, నమోదు పత్రాలపై అవగాహనతో వ్యక్తిగత సేవలు అందించిన డాక్యుమెంట్ రైటర్స్‌పై ప్రజలకు ఉన్న విశ్వాసానికి కొత్త విధానంలో ప్రత్యామ్నాయం ఉందా అని ఆయన నిలదీశారు. "ఒక కుటుంబం తరాల రికార్డులు డాక్యుమెంట్ రైటర్‌కు తెలుసని, కొత్త కేంద్రానికి అది తెలుస్తుందా?" అని ప్రశ్నించారు. ఆధార్, పాన్, ఆస్తి పత్రాలు, వారసత్వ వివరాలు, మొబైల్ నంబర్లు వంటి సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య సంస్థలు నిర్వహించే సందర్భంలో సమాచార భద్రత, గోప్యతకు ఎలాంటి హామీ ఉందని దువ్వాడ శ్రీధర్ బాబా ప్రశ్నించారు. "ప్రజల జీవిత రహస్యాలు ప్రైవేటు చేతుల్లోకి వెళ్తాయా?" అని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు స్థానిక డాక్యుమెంట్ రైటర్స్ సహాయంతో నమోదు ప్రక్రియ పూర్తి చేసుకుంటున్నారని, కొత్త విధానంలో వారికి అదే స్థాయి అందుబాటు, వ్యక్తిగత సహాయం కొనసాగుతుందా అనేది అనుమానమేనని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానంలో సేవలందించే సంస్థలు వసూలు చేసే సేవా రుసుములు సామాన్య ప్రజలపై అదనపు భారంగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత వర్గాలతో సమగ్ర చర్చలు జరిపిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ జీవోను మరోసారి పునః సమీక్షించాలని దువ్వాడ శ్రీధర్ బాబా కోరారు. ప్రభుత్వ అనుమతి పొందిన డాక్యుమెంట్ రైటర్స్ జీవనోపాధికి చట్టబద్ధమైన రక్షణ కల్పించే స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని, ప్రస్తుతం అమలులో ఉన్న నమోదు విధానాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. "డాక్యుమెంట్ రైటర్స్ కేవలం వృత్తిదారులు కాదు. వారు ప్రజల విశ్వాసపాత్రులు. వారి సేవలు లేకుండా నమోదు వ్యవస్థ గాడిలో పడదు" అని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా ధర్మాన కృష్ణదాస్ జన్మదిన వేడుకలు



**'పలాస, జులై 7 (వార్త):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ జన్మదిన వేడుకలు మంగళవారం మబుగం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ఉదయం నుండే పార్టీ జెండాలు, బ్యానర్లతో కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ముఖ్య అతిథిగా హాజరై ధర్మాన కృష్ణదాస్ కి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ ధర్మాన కృష్ణదాస్ వైఎస్ఆర్ సీపీ పార్టీకి వెన్నెముకగా నిలిచారని, ఆయన నిబద్ధత, క్రమశిక్షణ యువ నాయకులకు ఆదర్శమని కొనియాడారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ధర్మాన కృష్ణదాస్ దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు తరలివచ్చి ధర్మాన కృష్ణదాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అంతా పార్టీ నినాదాలు, డప్పుల చప్పుళ్లతో ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ధర్మాన కృష్ణదాస్ నాయకత్వంలోనే పార్టీ ముందుకు సాగాలని కార్యకర్తలు జై జై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగసాయి కృష్ణ యాదవ్, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, వైఎస్ఆర్సిపి పలాస మండల శాఖ అధ్యక్షులు దువ్వాడ రవి, పలాస వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు

## యువతకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి



**పలాస, జులై 7 (వార్త):** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మంగళవారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ థమీమ్ అన్సారియాను మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిసి పలాస నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పలాస మున్సిపాలిటీ పరిధిలో యువతకు మెరుగైన క్రీడా సౌకర్యాలు కల్పించి క్రీడలను ప్రోత్సహించేందుకు మినీ స్టేడియం నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. బుడార్సింగి పీఎం జన్మన్ హాస్టల్ ప్రారంభమైన నేపథ్యంలో ఆ ప్రాంతానికి చెందిన 81 మంది గిరిజన విద్యార్థులు ప్రతిరోజూ సుమారు 8 కిలోమీటర్లు నడిచి పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని వివరించారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బుడార్సింగి పీఎం జన్మన్ హాస్టల్ ప్రాంగణంలోనే పాఠశాల ఏర్పాటు చేయాలని డైరెక్టర్ ని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల విద్యా హక్కును పరిరక్షించే దిశగా ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

## అధ్వానంగా అక్కివలస మట్టి రహదారి

**జలుమూరు, జులై 7(వార్త):** అక్కివలస గ్రామానికి వెళ్లే మట్టి రహదారి పూర్తిగా దెబ్బతినడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాగోడు నుంచి అక్కివలస వరకు ఉన్న రహదారి గోతులమయంగా మారడంతో నిత్యం ప్రయాణం నరకప్రాయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి వెడల్పు కూడా తక్కువగా ఉండడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు గ్రామానికి చేరుకోవడం కూడా కష్టంగా మారుతోందని గ్రామస్థులు పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారి బురదమయంగా మారి ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, రైతులు, కూలీలు నిత్యం అవస్థలు పడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాగోడు--అక్కివలస రహదారికి శాశ్వతంగా బీటీ రోడ్డు నిర్మించి ప్రజల రాకపోకలకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. రాబోయే వర్షాకాలానికి ముందే రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

# “వైఎస్ కుటుంబమంటే బల్లకు ప్రాణం”

**- మూడు దశాబ్దాలుగా వైఎస్సార్ ఆశయాలకు కట్టుబడిన నాయకుడు**

**మాజీ మున్సిపల్ చైర్మన్ గిరిబాబు**



**పలాస, జులై 7 (వార్త):** రాజకీయ చైతన్యానికి, వామపక్ష భావజాలానికి, రైతాంగ ఉద్యమ పోరాటాలకు పురిటిగడ్డ పలాస. ఆ గడ్డలో పుట్టిన వారికి పౌరుషం ఎక్కువ. అదే కోవకు చెందిన వారు వైఎస్సార్సీపీ సీనియర్ నేత, పలాస– కాశీబుగ్గ పురపాలక సంఘం తాజా మాజీ చైర్మన్ బల్ల గిరిబాబు. విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై ఆసక్తి కలిగిన బల్ల గిరిబాబు సంపన్న రైతు కుటుంబం నుంచి వచ్చినప్పటికీ సామాజిక స్పృహ ఎక్కువ. నాడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పటి నుంచే ఆయనంటే వల్లమాలిన అభిమానం. ఆనాడు డాక్టర్ కె. విశ్వనాథం క్రియాశీలక రాజకీయాల్లో రాణించేటప్పుడు ఆయనకు శిష్యుడిగా బల్ల గిరిబాబు రాజకీయ అరంగేట్రం చేశారు. 19 ఏళ్ల వయసులోనే పలాస పిఎసిఎస్ అధ్యక్ష ఎన్నికలలో పోటీకి సిద్ధపడ్డారు. ముక్కు సూటి వ్యక్తిత్వం, రాష్ట్ర, జాతీయ రాజకీయాలపై మంచి ఆసక్తి, పలువురు రాజకీయ ప్రముఖులతో స్నేహ సంబంధాలు ఉండటం వల్ల అతి తక్కువ కాలంలోనే రాష్ట్ర నాయకులతో మంచి సంబంధాలు పెంచుకున్నారు. ఒక దశలో పలాస – కాశిబుగ్గ పురపాలక సంఘంలో కో ఆప్షన్ సభ్యులుగా ఆయన ప్రాతినిధ్యం వహించగా ఆయన సతీమణి బల్ల ఉష కౌన్సిలర్ గా ప్రాతినిధ్యం వహించారు. నాడు పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసిన వజ్జ బాబు రావుకు కుడి భుజంగా వ్యవహరిస్తూ క్రియాశీలక రాజకీయాల్లో బల్ల గిరిబాబు దూకుడు ప్రదర్శించారు. ఆనాడు వజ్జ బాబురావు మున్సిపల్ చైర్మన్ గా విజయం సాధించడంలో బల్ల గిరిబాబు కీలక పాత్ర పోషించారు. తర్వాత రోజుల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా బల్ల గిరిబాబు దగ్గరయ్యారు. అంతకుముందు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కొనసాగించిన పాదయాత్రలో బల్ల గిరిబాబు ఈ ప్రాంత ప్రజలను వెంటబెట్టుకొని పాదయాత్ర చేపట్టిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అఖండ స్వాగతం పలికారు.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం అభివృద్ధిలో కూడా తనవంతుగా బల్ల గిరిబాబు కృషి చేశారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అకాల మృతితో కాంగ్రెస్ పార్టీ బలహీన పడడంతో, నాడు ఆయన తనయుడు వైఎస్ జగన్ కు అండగా నిలిచి, పలాస నియోజకవర్గంలో వైఎస్సార్సీపి ఆవిర్భావానికి తనవంతుగా ఆయన చాలా శ్రమించారు. మరో దశలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల పాదయాత్ర చేపట్టినప్పుడు పలాసలో ఆమె యాత్ర విజయవంతానికి బల్ల గిరిబాబు కృషి చేశారు. తర్వాత వైఎస్ జగన్ పాదయాత్ర లో కూడా బల్ల గిరిబాబు భాగస్వామ్యం కాబడ్డారు. పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ గా విజయం సాధించిన తర్వాత స్థానిక మున్సిపల్ అభివృద్ధిలో తనదైన మార్క్ చూపించారు. నీతికి నిజాయితీకి కట్టుబడిన కాకుండా, మున్సిపాలిటీలో ఎటువంటి అవినీతి ఆరోపణ లేకుండా, తన మదిలో ఉన్న ఎజెండా ప్రకారం కీలకమైన కేటి రోడ్డు అభివృద్ధి, పెసరపాడు రోడ్డు, పురుషోత్తపురం రోడ్డు, దత్తాత్రయ ఆశ్రమం రోడ్డు తోపాటు తాగునీటి సౌకర్యానికి కొన్ని పవర్ బోర్లు వేశారు. అలాగే అనేక సీసీ రోడ్లు వార్డుల్లో వేశారు. ఒక దశలో నాటి రాష్ట్ర మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజుకు ఆయనకు మధ్య కొన్ని విభేదాలు పొడ చూపాయి. మందుకు కొన్ని రాజ్యాంగేతర శక్తులు తమ పబ్బం గడుపుకోవడానికి మున్సిపాలిటీలో షాడో పరిపాలన సాగించిన పరిస్థితి లేకపోలేదు. అనేక అవమానాలు ఎదురైనా కూడా ఏమాత్రం కృంగిపోకుండా, ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఆత్మగౌరవంతోనే పదవి కాలం పూర్తి చేశారు.

బల్ల గిరిబాబు అంటే వైఎస్సార్ సీపీలో అందరికీ ప్రత్యేకమైన గౌరవం ఉంది. రాజకీయ ప్రత్యర్థులు సైతం ఆయనంటే గౌరవిస్తారు. వైఎస్సార్సీపి జిల్లా పెద్దలు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణ దాస్, తమ్మినేని సీతారాం ఆశీస్సులు బల్ల గిరిబాబుకు ఉన్నాయి. పార్టీలో ఎన్ని అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ ఆయన ఇప్పటికీ నిత్యం పలాస నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ శ్రేణులను కలుస్తూ.. వారి బాగోగులు తెలుసుకుంటూ ప్రజలతో మమేకం కావడం ఆయనకు రివాజు అయింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ, 2029 ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలి అంటూ.. క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు భరోసా ఇస్తూ.. పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తున్న బల్ల గిరిబాబు వంటి మిస్టర్ క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకుడి సేవలు వైఎస్సార్సీపి అధిష్ఠానం ఎంతవరకు గుర్తిస్తుందో చూడాలి.

## విద్యార్థుల నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలి

**- పలు ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓ మాధవరావు**

**- నాణ్యమైన బోధనతో మెరుగైన ఫలితాలు సాధించాలి**

**- ఉపాధ్యాయులకు సూచన**



**జలుమూరు, జులై 7(వార్త):** జలుమూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) బమ్మిడి మాధవరావు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని దరివాడ, బావాజీపేట, వెలుసోద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యా బోధన, హాజరు, విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎంఈఓ వారి పఠనం, రాత, గణిత నైపుణ్యాలను పరీక్షించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారి అభ్యాస స్థాయికి అనుగుణంగా ఉపాధ్యాయులు బోధన అందించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన అలవాటు చేసేందుకు తల్లిదండ్రులకు కూడా తగిన అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. పాఠశాలలకు విద్యార్థులు సమయానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని పేర్కొన్న ఆయన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాలలు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పరిశీలన సందర్భంగా పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతులు, విద్యా బోధనపై కూడా సమీక్ష నిర్వహించారు.

## టెన్నికాయిట్ పోటీలకు

## బాల, బాలికల జట్ల ఎంపిక

**పలాస, జులై 7 (వార్త):** పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం నిర్వహించిన శ్రీకాకుళం జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల టెన్నికాయిట్ ఎంపికలకు ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రవికుమార్ హాజరయ్యారు. హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర పోటీల్లో చక్కని ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి తవిటయ్య, శ్రీకాకుళం జిల్లా టెన్ని కాయట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. సంతోష్ కుమార్ ఎస్. వి. జోగారావు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి. శంకర్రావు, ఆర్. శ్రీనివాసరావు, జీ.లోకేష్, మధు, బి. తిరుమల, దామోదర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 11, 12 తేదీల్లో ప్రకాశం జిల్లా జరుగుమల్లిలో జరగనున్న రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని తవిటయ్య చెప్పారు.

బాలురు జట్టు:

కే.గౌతమ్, కార్తీక్ మహారణా, బి.రిషి, ఎం.స్వరాజ్, స్టాండ్‌బైగా ఎన్.ప్రేమ్ కుమార్, కే.లికిత్

బాలికల జట్టు:

ఎన్.దివ్య, శుభశ్రీ సాహూ, పి.యుగున, ఎస్.సంతోషి

స్టాండ్ బైగా

కె.హేమలత, జి.సోనియా ఎంపికయ్యారని పి. తవిటయ్య తెలిపారు.



## బేతాళపురంలో స్వచ్ఛరథంపై అవగాహన



**మందస, జులై 7(వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ సంకల్పం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూటమిగా ముందడుగు వేస్తున్నట్లు వెలుగు గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. బేతాళపురం పంచాయతీలో మంగళవారం సమగ్ర ఓటర్ల జాబితా తయారీ ‘సర్’ ప్రోగ్రాంను పర్యవేక్షణ చేస్తూ స్వచ్ఛరథాల అవశ్యకత ను వివరించారు. గ్రామాలలో స్వచ్ఛ దూతల ద్వారా ప్రతీ ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తలను సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ద్వారా కంపోస్టు తయారు చేసి, గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ రైతులకు అందించడమే కాకుండా గ్రామాల్లో పొడి చెత్తలను తొలగించడానికి ప్లాస్టిక్, ఐరన్ తదితర రీ సైక్లింగ్ కు ఉపయోగపడే వస్తువులను సేకరించడానికి ప్రభుత్వం అన్ని గ్రామాల్లో కూడా షెడ్యూల్ ప్రకారం ఈ స్వచ్ఛ రథాలను గ్రామాలకు పంపిస్తుందన్నారు. ద

ఈ రథం దగ్గరకు ప్లాస్టిక్ బాటిల్స్ తదితర వారికి ఉపయోగం లేని వస్తువులకు గృహ అవసరాలకు ఉపయోగపడే కాఫీ, టీ పొడి, షాంపూ, డిటర్జెంట్ పౌడర్స్, సబ్బు బిళ్ళలు, అగరవత్తులు మొదలగు వస్తువులు కూడా అందిస్తూ గ్రామాలలో ఉపయోగం లేని ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్స్ తదితర పనికిరాని వస్తువులకు విలువ కట్టి మన ఇంటికి అవసరమైన వస్తువులు కూడా అందిస్తున్నట్లు వివరించారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి మంజుల, సచివాలయం సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు మహిళలుకు, గ్రామస్తులందరికీ విస్తృతం గా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు, వెలుగు సిబ్బంది, వి.ఓ.ఏ.శివలక్ష్మి, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగం హోమియో ఆసుపత్రి

# పునప్రారంభానికి చర్యలు

**- ఆగస్టు చివరి నాటికి సేవలు పునరుద్ధరిస్తాం**

**- జిల్లా హోమియో అధికారి హామీ**

**- పీజీఆర్ఎస్ ఫిర్యాదుతో**

**కదిలిన యంత్రాంగం**

**జలుమూరు, జులై 7 (వార్త):** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలోని ప్రభుత్వ హోమియో ఆసుపత్రిని పునఃప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దాదాపు 50 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి గత రెండేళ్లుగా వైద్యులు, సిబ్బంది లేక మూతపడడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఈ ఆసుపత్రికి రోజూ సుమారు 100 మందికి పైగా రోగులు వచ్చి చికిత్స పొందేవారు. హోమియో వైద్యంపై విశ్వాసం ఉన్న రోగులు ప్రస్తుతం వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. గతంలో పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జూలై 3న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, 2024 శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి నాయుడుగారి రాజశేఖర్ జిల్లా కలెక్టర్‌కు పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేసి, మూతపడిన హోమియో ఆసుపత్రిని మరమ్మతులు చేసి వెంటనే పునఃప్రారంభించాలని కోరారు. అనంతరం జిల్లా హోమియో అధికారిని కలిసి ఆసుపత్రి పరిస్థితిని వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జిల్లా హోమియో అధికారి తన సిబ్బందితో కలిసి శ్రీముఖలింగం ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి భవనం, ఫర్నిచర్, ఔట్‌పేషెంట్ విభాగం, ఇతర గదులను పరిశీలించి అవసరమైన మరమ్మతులపై సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రికి చిన్నచిన్న మరమ్మతులు చేపట్టి, భవనానికి రంగులు వేసి, అవసరమైన సిబ్బంది, వైద్యుడిని నియమించి ఆగస్టు నెలాఖరులోగా పాత విధానంలోనే సేవలను పునరుద్ధరిస్తామని జిల్లా హోమియో అధికారి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన నివేదికను కూడా అందజేసినట్లు సమాచారం. ఈ పరిణామంపై గ్రామస్తులు, రిటైర్డ్ కమ్యూనికేషన్స్ సీఐ సూరా రామసూర్యారావు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు తిరిగి అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ణ వీరుడు, గుంట నారాయణరావు, నాని మాస్టర్, వార్డు సభ్యుడు పైడి రమణ, శ్రీముఖలింగం యువజన సంఘ సభ్యుడు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాకుళం

## కాశీబుగ్గలో డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్.. రిజిస్ట్రేషన్లు నిలిచివేత



**పలాస, జులై 7 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెం.396తో పాటు పీపీపీ (పబ్లిక్–ప్రైవేట్ పార్ట్నర్‌షిప్) విధానాన్ని వ్యతిరేకిస్తూ కాశీబుగ్గలో డాక్యుమెంట్ రైటర్లు రెండు రోజుల పెన్‌డౌన్ ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల తమ ఉపాధికి తీవ్ర నష్టం కలుగుతుందని ఆరోపిస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. పెన్‌డౌన్ ఆందోళన ప్రభావంతో కాశీబుగ్గ సబ్–రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. ఒక్క స్లాట్ బుకింగ్ కూడా నమోదు కాకపోవడంతో కార్యాలయం వెలవెలబోయింది. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొని నిరాశతో వెనుదిరిగారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్లు మాట్లాడుతూ జీఓ నెం.396, పీపీపీ విధానం అమలైతే వేలాది మంది డాక్యుమెంట్ రైటర్ల జీవనోపాధి ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాలను ఉపసంహరించుకుని, తమ సమస్యలపై చర్చలు జరిపి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని డాక్యుమెంట్ రైటర్ల సంఘం హెచ్చరించింది.

## నేడు మందసలో టీడీపీ ప్రత్యేక సమావేశం



**మందస, జులై 7(వార్త):** మందసలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ నెల 8న తెలుగుదేశం పార్టీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు టీడీపీ మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష ఆదేశాల మేరకు బుధవారం ఉదయం10 గంటలకు మందస తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండలస్థాయిలో జరుగుతుందన్నారు. సీనియర్ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర కమిటీల్లో ఉన్న నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని దుర్యోధన కోరారు.

## నొల్లూరులో మెగా వైద్య శిబిరం విజయవంతం



**మందస, జులై 7(వార్త):** దున్నవూరు పంచాయతీ నొల్లూరులో నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతమయ్యింది. జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరం గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన ముఖ్య అతిథిగా హాజరై, శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల చెంతకే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు ఈ శిబిరానికి హాజరై ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకుని, మందులను పొందారు. వైద్య శిబిర ప్రాంగణంలోనే పరిధి యూనిట్ కన్వీనర్ కుప్పిలి వెంకటరావు జన్మదిన వేడుకలు జరిగాయి. నాయకులు, కార్యకర్తలతో ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బావన దుర్యోధన సమక్షంలో ఆయన చేత కేక్ కట్ చేయించి, ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు నవీన్ యాదవ్, యూనిట్ కన్వీనర్ కుప్పిలి వెంకటరావుతో పాటు పలువురు ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, సీనియర్ నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం చేపట్టాలని గంగాధర్‌రావుపేట వాసుల విజ్ఞప్తి

**జలుమూరు, జులై 7(వార్త):** జోనంకి పంచాయతీ పరిధిలోని గంగాధర్‌రావుపేటలో రహదారి నిర్మాణం చేపట్టకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు కాలువల నిర్మాణం పూర్తయినప్పటికీ రహదారిని నిర్మించకపోవడంతో ప్రజలు బురదమయమైన దారిలోనే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో రహదారికి ఇరువైపులా ఇటీవల మురుగు కాలువలను నిర్మించినప్పటికీ, మధ్యలో రోడ్డును పూర్తి చేయకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారి దారి మొత్తం బురదగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నడిచి వెళ్లేవారితో పాటు ద్విచక్ర వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఈ దారిలో ప్రయాణించేందుకు నానా అవస్థలు పడుతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలు కూడా కష్టంగా మారుతున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. రహదారి పూర్తికాకపోవడంతో వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించాలని, పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గంగాధర్‌రావుపేట వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



## శ్రీకాకుళం

# చారిత్రక కట్టడాల కూల్చివేతలను పరిశీలించిన అధికారులు

**- ఎంపీడీఓ, ఏపీఓ క్షేత్రస్థాయిలో పర్యటన**



**మందస, జులై 7(వార్త):** మందస పట్టణంలోని చారిత్రక కట్టడాల కూల్చివేతలకు వ్యతిరేకంగా పలు ప్రజాసంఘాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో మందస మండల అభివృద్ధి అధికారి వై.వెంకటరమణ, ఉపాధి హామీ పథకం ఏపీఓ బి.వి.హరికృష్ణతో కలసి క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా పాత మండపం దానిపై ఉన్న శిలా శాసన చిత్రాలను (ఫైల్ కాపిలను) కూడా వీక్షించారు. స్థానిక ప్రజల నుండి వచ్చిన ప్రశ్నకు ఎంపీడీఓ సమాధానమిస్తూ ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ప్రజలు అందించిన వినతి పత్రాన్ని పరిశీలించిన తర్వాతే తాము ఇక్కడికి వచ్చామని తెలిపారు. ఇదొక చారిత్రక ప్రదేశంగా చెప్పడానికి ఇక్కడ అనేక ఆనవాళ్లు ఉన్నాయని, ఈ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన హితవు పలికారు. ఇక్కడ జరుగుతున్న పనులను తక్షణమే నిలుపుదల చేసే అంశంపై కాంట్రాక్టర్ తో మాట్లాడతామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఏపీఓ హరిక్రిష్ణ మాట్లాడుతూ ఈ చారిత్రక ప్రదేశంలో ఏవైనా నిర్మాణాలు చేపట్టాలనే చర్చ వచ్చినప్పుడు, ముందుగా గ్రామ పెద్దలు, స్థానికులు కలిసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తాము స్పష్టంగా చెప్పామన్నారు. అంతే తప్ప, ఇక్కడ తవ్వకాలు జరపాలనేది తమ శాఖాపరమైన నిర్ణయం కాదని ఆయన వివరణ ఇచ్చారు. గోపాలసాగరం సుందరీకరణకు సంబంధించిన అభివృద్ధి పనులు ఆహ్వానించదగ్గవేనని ప్రముఖ సంఘ సేవకుడు గిన్ని తిరుపతిరెడ్డి అన్నారు. అయితే, ఈ పనుల నిమిత్తం అక్కడ ఉన్న చారిత్రక కట్టడాలను ధ్వంసం చేయడం విచారించదగ్గ విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగరం గట్టుకు తూర్పు అభిముఖంగా ఉన్న ఖాళీ ప్రదేశాన్ని ఎంపీడీఓకు చూపిస్తూ ఈ ప్రదేశంలో నిర్మాణాలు చేపట్టకుండా, వేల ఏళ్ల చరిత్ర కలిగిన కట్టడాలను ధ్వంసం చేసి ఇక్కడ జిమ్ నిర్మిస్తామని చెప్పడం బాధ్యతారాహిత్యమని ఆయన మండిపడ్డారు. గౌరంగ పండా మాట్లాడుతూ ఎవరి మెప్పు కోసం ఈ చారిత్రక కట్టడాలను కూల్చివేశారని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ చారిత్రక ప్రదేశం చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలని, పూర్వ మండపాన్ని, ఆ మండపం చుట్టూ విశిష్టమైన శిలాస్తరణాన్ని(రాతి కట్టడాన్ని) ప్రభుత్వమే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. మందస ఎంపీటీసీ-2 కంచి బెహరా మాట్లాడుతూ ఈ ప్రాంతంలోనున్న ప్రజాప్రతినిధులకు కూడా తెలియనీయకుండా అంత రహస్యంగా చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని అయన అన్నారు. గ్రామాభివృద్ధి గ్రామంలోని ప్రజలందరికీ సంబంధించిందని, అంతేగాని కొద్దిమంది వ్యక్తులకు చెందినది కాదని ఆయన హితవు పలికారు. ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నప్పటికీ ఆ చారిత్రిక ప్రదేశాన్ని ధ్వంసం చేయడం ఏమిటని ఆయన అన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త శ్రీనివాస్ పాడి, ప్రాచీన కట్టడాల పరిరక్షణ కమిటీ కన్వీనర్ మామిడి కోదండరావు, కురేష్, గోంగా తదితరులు పాల్గొన్నారు.

## జూద శిబిరంపై పోలీసుల దాడి

**-ఐదుగురు అరెస్టు. నగదు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాల స్వాధీనం**

**జలుమూరు, జులై 7 (వార్త):** కూర్మనాథపురం సమీపంలోని ఓ తోటలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై పోలీసులు సోమవారం సాయంత్రం ఆకస్మికంగా దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో నగదు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జలుమూరు ఎస్సై అశోక్‌బాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది జూదం జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తోటలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూదం ఆడుతున్న ఐదుగురిని పట్టుకుని వారి వద్ద నుంచి రూ.4,820 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వెల్లడించారు. జిల్లాలో జూదం, ఇతర అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఎస్సై అశోక్‌బాబు కోరారు.

## పాఠశాలల బలోపేతానికి 'లీప్' యాప్



**సారవకోట, జులై 7(వార్త):** ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు విద్యార్థుల విద్యా ప్రగతిని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు 'లీప్' యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) మద్దు వెంకటరమణ తెలిపారు. మంగళవారం చిన్న కిట్టాలపాడు సహా పలు ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'లీప్' యాప్ ద్వారా ఉపాధ్యాయుల అర్హతలు, బోధన విధానం, విద్యార్థుల హాజరు, విద్యా పురోగతి, ఇతర వివరాలను నమోదు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని వివరించారు. యాప్ ద్వారా విద్యార్థుల విద్యా స్థాయిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు పాఠశాలల పనితీరును మరింత పారదర్శకంగా పర్యవేక్షించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు 'లీప్' యాప్‌ను సద్వినియోగం చేసుకుని తమ పిల్లల విద్యా పురోగతి, హాజరు వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పాఠశాలలతో సమన్వయం పెంపొందించుకోవాలని ఎంఈవో మద్దు వెంకటరమణ సూచించారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

## నరసన్నపేట ఆర్అండ్‌బీ డీఈగా జగన్మోహన్ రాజు బాధ్యతల స్వీకారం



**నరసన్నపేట, జులై 7 (వార్త):** నరసన్నపేట రోడ్లు-భవనాల (ఆర్అండ్‌బీ) శాఖ డిప్యూటీ ఇంజినీరుగా జగన్మోహన్ రాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతిపై ఈ స్థానానికి బదిలీ అయిన ఆయనకు శాఖ సిబ్బంది ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ, గతంలో శ్రీకాకుళంలో క్వాలిటీ కంట్రోల్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించిన అనంతరం పదోన్నతిపై నరసన్నపేటకు వచ్చానని తెలిపారు. గతంలో కూడా నరసన్నపేటలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేసిన అనుభవం ఉండటంతో స్థానిక పరిస్థితులపై అవగాహన ఉందన్నారు. రోడ్లు--భవనాల శాఖ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు అధికారులు, సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాఖ అధికారులు, సిబ్బంది జగన్మోహన్ రాజుకు శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## గంజాయి సేవిస్తున్న యువకుడి అరెస్టు

**మందస, జులై 7(వార్త):** మందస మండలానికి చెందిన ఓ యువకుడు గంజాయి సేవిస్తున్నట్టు నిర్ధారణ కావడంతో అరెస్ట్ చేశామని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ చెప్పారు. అనుమానంగా సంచరిస్తున్న ఈ యువకుడిని ప్రభుత్వం అందజేసిన ఈగల్ కిట్ ద్వారా పరీక్షలు చేయగా.. పాజిటివ్ రావడంతో అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ యువకుడిని కోర్టులో హాజరు పరచనున్నట్టు తెలిపారు. కొన్ని నిబంధనల ప్రకారం పూర్తి స్థాయి వివరాలను వెల్లడించలేమని చెప్పారు.



## గొట్టా బ్యారేజ్ ఎడమ కాలువకు షట్టర్లు ఏర్పాటు చేయాలి

**- ఖరీఫ్‌కు నీటి విడుదల.. నిల్వ లేక దిగువకు వృథాగా పారే పరిస్థితి**

**- సాగునీరు పొలాలకు అందేలా చర్యలు తీసుకోవాలని రైతుల విజ్ఞప్తి**



**నరసన్నపేట, జులై 7 (వార్త):** ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు అనుగుణంగా గొట్టా బ్యారేజ్ నుంచి సోమవారం అధికారులు సాగునీటిని విడుదల చేశారు. అయితే ఎడమ ప్రధాన కాలువకు షట్టర్లు లేకపోవడంతో విడుదల చేసిన నీరు నిల్వ కాకుండా దిగువ ప్రాంతాలకు వృథాగా పారిపోయే పరిస్థితి నెలకొంటోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గొట్టా బ్యారేజ్ నుంచి విడుదలైన నీరు సాగుభూములకు చేరి రైతులకు ప్రయోజనం చేకూరాల్సి ఉండగా, ఎడమ కాలువ వద్ద షట్టర్లు లేకపోవడంతో నీటి నిల్వ సాధ్యం కావడం లేదని రైతులు చెబుతున్నారు. దీంతో ఖరీఫ్ సీజన్‌లో సాగునీటిపై ఆధారపడే రైతులకు పూర్తి స్థాయిలో లాభం చేకూరడం లేదని వాపోతున్నారు. సాగునీటి నిర్వహణలో లోపాల కారణంగా విలువైన నీరు వృథాగా పోతోందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎడమ కాలువకు షట్టర్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. నీటిని అవసరమైన మేర నిల్వ చేసి కాలువల ద్వారా పొలాలకు సక్రమంగా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభమైన నేపథ్యంలో సాగునీటి వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని రైతులు ప్రభుత్వాన్ని, సాగునీటి శాఖ అధికారులను కోరుతున్నారు.

## సురేష్ కుటుంబానికి నీలకంఠం పరామర్శ



**మందస, జులై 7(వార్త):** భారతీయ జనతా పార్టీ నాయకుడు, సోషల్ వర్కర్ కొంచాడ సురేష్ కుమార్ తండ్రి కొంచాడ మోహనరావు హటాత్తుగా ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న అగ్నికుల క్షత్రియ జిల్లా నాయకుడు, మాజీ ఎంఎల్ఏ జుత్తు జగన్నాయకుల సోదరుడు జుత్తు నీలకంఠం సురేష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. మోహనరావు మా కుటుంబానికి అత్యంత సన్నిహితులని పేర్కొన్నారు. ఆయన మరణం ఆ కుటుంబానికి తీరని లోటు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని నీలకంఠం తెలిపారు. సురేష్ కుమార్ ను ఓదార్చి, సానుభూతి తెలిపారు.

## భావనపాడు బీచ్‌పై బరితెగింపు

**-సీఆర్‌జెడ్ భూముల్లో అధికార పార్టీ నేత దూకుడు**

**- సరుగుడు చెట్లు నరికి వాల్టా చట్టానికి తూట్లు**

**- ఆక్రమిత భూమిలో గదుల నిర్మాణానికి పునాదులు**

**- అడ్డుకున్న మెరైన్ సీఐ రాముతో వాగ్వాదం**

**- తహసీల్దార్ హేమసుందరరావు ఆదేశాలతో రంగంలోకి ఆర్ఐ చంద్రమౌళి**

**- అక్రమ నిర్మాణాలకు బ్రేక్**

**- ఉన్నతాధికారులకు నివేదిక**

**పలాస/ సంతబొమ్మాళి, జులై 7 (వార్త):** ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పేరుతో పెత్తనం" అంటూ స్థానికుల ఆరోపణలు. సంతబొమ్మాళి మండలం భావనపాడు తీరప్రాంతంలో సీఆర్‌జెడ్ (కోస్టల్ రెగ్యులేషన్ జోన్) భూముల ఆక్రమణ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. తీరప్రాంత రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేస్తున్న నిబంధనలను బేఖాతరు చేస్తూ అధికార పార్టీకి చెందిన నాయకుడు అడ్ల రాజేష్ సీఆర్‌జెడ్ పరిధిలోని భూమిపై కన్నేసి, అక్కడ ఉన్న సరుగుడు చెట్లను నరికివేసి నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం తీరప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని దానిని ఆదాయ వనరుగా మార్చుకునే ఉద్దేశంతో ముందుగా సరుగుడు చెట్లను తొలగించారు. అనంతరం ఎలాంటి అనుమతులు లేకుండానే రెండు గదుల నిర్మాణానికి పునాదులు వేసినట్లు చెబుతున్నారు. సీఆర్‌జెడ్ నిబంధనల ప్రకారం ఇలాంటి నిర్మాణాలు నిషేధమైనప్పటికీ వాటిని పట్టించుకోకుండా పనులు కొనసాగించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ విషయం తెలుసుకున్న భావనపాడు మెరైన్ సీఐ రాము వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మెరైన్ సీఐతో అడ్ల రాజేష్ తీవ్ర వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. అధికారుల విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మెరైన్ సీఐ ఇచ్చిన సమాచారంతో స్పందించిన తహసీల్దార్ హేమసుందరరావు, వెంటనే రెవెన్యూ అధికారులను ఘటనాస్థలానికి పంపించారు. ఆయన ఆదేశాల మేరకు ఆర్ఐ చంద్రమౌళి స్థలాన్ని పరిశీలించి, నిర్మాణాలు అక్రమమని గుర్తించి పనులను నిలిపివేశారు. పూర్తి వివరాలతో నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు కేసు నమోదు అయ్యిందా? సరుగుడు చెట్లను నరికివేసిన వారిపై చర్యలు తీసుకుంటారా? సీఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయా? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, "అడ్ల రాజేష్ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పేరును చెప్పుకుని ప్రభుత్వ భూములపై పెత్తనం చెలాయిస్తూ తన పని చేసుకుంటుంటాడు" అని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రాజకీయ అండతో ప్రభుత్వ భూములను ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అధికారులు కఠిన చర్యలు తీసుకుని ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. భావనపాడు తీరప్రాంతంలో చోటుచేసుకున్న ఈ వ్యవహారం ప్రస్తుతం జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారింది. రెవెన్యూ, మెరైన్, అటవీ శాఖలు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



## కృష్ణదాసు పేరిట అనాధలకు అన్నదానం



**సోంపేట, జులై 7 (వార్త):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ ధర్మాన కృష్ణదాసు జన్మదిన సందర్భంగా మంగళవారం సోంపేట సమీపంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధల ఆశ్రమంలో కృష్ణ దాస్ పేరిట ఇచ్ఛాపురం వైసిపి సమన్వయకర్త సాడి శ్యాం ప్రసాదరెడ్డి అన్నదానం నిర్వహించారు. మంగళవారం రాత్రి అనాధాశ్రమంలో అనాధలు,వృద్ధులు, వికలాంగులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఆశ్రమ నిర్వాహకులు గుల్ల రమేష్, మోహన్ సోదరులు శ్యాం ప్రసాద్ సూచనల మేరకు చక్కనైన భోజనాలను అందరికీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ ను వృద్ధాశ్రమంలో ఆశీస్సులు అందజేశారు.

## కొత్తపేట ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎంఈఓ

**నరసన్నపేట, జులై 7 (వార్త):** మడపాం పంచాయతీ పరిధిలోని కొత్తపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) దాలి నాయుడు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, బోధన విధానాలను పరిశీలించి విద్యార్థుల అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. పాఠశాలకు చేరుకున్న ఎంఈఓ ముందుగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి పఠన, రచన, గణిత సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల నేర్చుకునే విధానంపై ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను అంచనా వేశారు. అనంతరం విద్యార్థుల హోంవర్క్ నోట్‌బుక్లను పరిశీలించి, బోధనలో నాణ్యత పెంపునకు అవసరమైన సూచనలు చేశారు. ఇటీవల నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) శిక్షణా తరగతుల ద్వారా ఉపాధ్యాయులకు ఆధునిక బోధన పద్ధతులపై తగిన శిక్షణ అందించామని తెలిపారు. ఆ శిక్షణ ఫలితాలు తరగతి గదిలో ప్రతిబింబించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రాథమిక విద్యా నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యమైన విద్య అందించాలని ఎంఈఓ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.



## నేడు మహానేత వైయస్సార్ జయంతి వేడుకలు

**- "పలాసలో ఘనంగా నివాళులు అర్పించనున్న వైఎస్సార్సీపీ"**

**- "డా. సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాలు"**




**పలాస, జులై 7 (వార్త):** దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకుని జులై 8 బుధవారం పలాస నియోజకవర్గ పరిధిలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నారు. పలాస మండలం, పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉదయం 9:30 గంటలకు వైఎస్ఆర్ స్క్వేర్ వద్ద, ఉదయం 10:30 గంటలకు వైఎస్ఆర్ హాస్పిటల్, పలాస వద్ద నివాళుల కార్యక్రమం జరుగుతుంది. వజ్రపుకొత్తూరు మండలంలో అక్కుపల్లి జంక్షన్ వద్ద, మందస మండలం ఉద్దానం క్లస్టర్ పరిధిలో రట్టి వద్ద, మందస క్లస్టర్ లో ఉమాగిరి వద్ద, సిరిపురం క్లస్టర్ లో బుడారసింగి వద్ద కూడా మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారు. మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఆశయాలను స్మరించుకుంటూ నిర్వహించే ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు, ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546